జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ | బుధవారం 5 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 184 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం పర్వదినం: సికింద్రాబాద్ బోనాలు, స్పెషల్ ఉత్సవం సూర్యోదయం: 5.40 । సూర్యాస్తమయం: 6.27 చంద్రోదయం: 9.03 । చంద్రాస్తమయం: 8.35 తిథి: బహుళ చవితి రా. 9.07 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పూర్వాభాద్ర రా. 8.41 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: అతిగండం రా. 10.34 వరకు, తదుపరి సుకర్మ కరణం: బవ ఉ. 9.15 వరకు, తదుపరి బాలువ రా. 9.07 వరకు, తదుపరి కౌలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# అటవీ భూములపై ఉక్కుపాదం

## వరుస ఆపరేషన్లతో ఆక్రమణలకు చెక్

## ఎఫ్ ఆర్ ఓ రమేష్




**గాంధారి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి )** గాంధారి రేంజ్ పరిధిలో అటవీ భూముల ఆక్రమణలపై అటవీశాఖ ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవల అక్రమణకు గురైన ఉట్నూర్ బీట్‌లోని కంపార్ట్‌మెంట్ నెం.747 పరిధిలో కందకాలు తవ్వించి 5 ఎకరాల అటవీ భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంది. భవిష్యత్తులో ఆక్రమణలకు తావులేకుండా సరిహద్దుల వెంట రక్షణ కందకాలు ఏర్పాటు చేశారు .ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్నూర్ బీట్ పరిధిలో ఒక వైపు 3 ఎకరాలు, మరో వైపు 2 ఎకరాలు కలిపి మొత్తం 5 ఎకరాల అటవీ భూమిని స్వాధీనం చేసుకున్నారు. అటవీ భూములపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు సహించబోమని, పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.స్వాధీనం చేసుకున్న భూముల్లో ఎవరూ సాగు చేయవద్దని తిప్పరం తండా గ్రామస్తులతో పాటు ఆల్ ఇండియా బంజారా సేవా సమితి గాంధారి మండల అధ్యక్షుడు బొట్టు మోతిరామ్ సూచించినట్లు ఎఫ్ ఆర్ ఓ రమేష్ తెలిపారు. అడవుల పరిరక్షణలో స్థానిక ప్రజలు, గిరిజన సంఘాల సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సలీం, సుల్తానా, బీట్ ఆఫీసర్ నవీన్, సుధీర్, శ్రీమతి తదితర అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

- ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల తొలి కర్తవ్యం
- వాగులు, చెరువులు, కల్వర్టుల వద్దకు వెళ్లొద్దు
- వరదలో చిక్కుకున్న పెళ్లి బస్సులోని 45 మందిని కాపాడిన పోలీసులు,
- అగ్నిమాపక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర
- విధి నిర్వహణలో అంకితభావం చూపిన సిబ్బందికి ఎస్పీ అభినందనలు



# 108 అంబులెన్స్ సేవలతో కనకల్ శిశువుకు పునర్జన్మ

## శ్వాస ఇబ్బందితో పుట్టిన చిన్నారిని కాపాడిన 108 చిన్న పిల్లల అంబులెన్స్ సిబ్బంది

- మార్గమధ్యంలో ఆక్సిజన్ సపోర్ట్, ఇన్క్యుబేటర్‌లో ఉంచి
- నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యుల కొరతపై ప్రజల్లో తీవ్ర ఆందోళన
- జిల్లా ఆసుపత్రి పేరుకేనా..?
- ప్రతి చిన్న సమస్యకూ రిఫరల్ చేయాల్సిందేనా..?
- ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్యం కోసం ఇతర జిల్లాలకు పరుగులు

**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కనకల్ గ్రామానికి చెందిన విజయలక్ష్మి రెండవ కాన్పులో మగ శిశువుకు జన్మనిచ్చింది. సాధారణ కాన్పులో పుట్టిన ఆ చిన్నారి పుట్టిన వెంటనే ఏడవకపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. శిశువు పరిస్థితి అత్యవసరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో 108 చిన్న పిల్లల అంబులెన్స్ సేవలు కీలకంగా మారాయి. అత్యాధునిక సౌకర్యాలతో ఉన్న చిన్న పిల్లల అంబులెన్స్‌లో శిశువును జాగ్రత్తగా ఉంచి, ప్రయాణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆక్సిజన్ సపోర్ట్ అందించారు. అలాగే ఇన్క్యుబేటర్‌లో ఉంచి శిశువు శరీర - మిగతా2లో



# ఉగ్రవాయి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శిశువులకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించడం, తల్లుల్లో అవగాహన పెంచడం, ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరాలను నిర్మించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శిశువుకు తల్లి పాలు ఎంతో అవసరమని, బిడ్డకు తల్లి పాలు అందించడం ద్వారా మంచి ఆరోగ్యం, రోగనిరోధక శక్తి లభిస్తాయని తెలిపారు. తల్లి పాలు ప్రకృతి ప్రసాదించిన అమృతం లాంటివని, బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన అన్ని పోషకాలు తల్లి పాలలో సమృద్ధిగా ఉంటాయని పేర్కొన్నారు.

# బోధన్ లో వైభవంగా శ్రీ నల్ల పోచమ్మ మాత పూజలు



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు04:** బోధన్ పట్టణంలోని సరస్వతీనగర్ కాలనీలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శ్రీ నల్ల పోచమ్మ మాత ఆలయంలో శాకాంబరీ మాత పూజలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ, కాలనీ వాసుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు పట్టణంలో ఆధ్యాత్మిక శోభను నింపాయి. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డితో పాటు 37వ వార్డు కౌన్సిలర్ ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో దేవీ మాతకు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, మంగళహారతులు శాస్త్రోక్తంగా జరిపించారు. కాలనీ వాసులు, మహిళలు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులలో విశేష సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల దేవి నామస్మరణలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. అనంతరం నాయకులు, కాలనీ పెద్దలు మాట్లాడుతూ.. పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. వానలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టి మహాప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో రాఘవపూర్ తండాలో ముందస్తు చర్యలు

**ప్రమాదంలో ఉన్న కుటుంబాలను పాఠశాలకు తరలింపు**

**చెరువులు, కుంటలను పరిశీలించిన సర్పంచ్**



**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ తండాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొన్ని నివాస గృహాలు ప్రమాదకర పరిస్థితికి చేరుకోవడంతో గ్రామపంచాయతీ అప్రమత్తమైంది. గ్రామ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రమాదకర స్థితిలో ఉన్న కుటుంబాలను తాత్కాలికంగా గ్రామ ప్రభుత్వ పాఠశాలకు తరలించి అక్కడే నివసించేలా ఏర్పాట్లు చేశారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనీల్ నరేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చర్యలకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. వర్షాల తీవ్రత దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందుగానే బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించడం ద్వారా గ్రామపంచాయతీ బాధ్యతాయుతంగా వ్యవహరించిందని స్థానికులు పేర్కొన్నారు. పాఠశాలలో ఆశ్రయం పొందిన కుటుంబాలకు అవసరమైన తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం సర్పంచ్ ఎడ్ల వీనీల్ నరేష్, ఉపసర్పంచ్ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవిలత, జీపీఓ రవి కలిసి గ్రామంలోని చెరువులు, కుంటలు, వాగులు, లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల నీటి ప్రవాహం, చెరువుల నీటి మట్టం, కట్టల పరిస్థితిని పరిశీలించి ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా నీటి ప్రవాహాల వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వీనీల్ నరేష్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రతే గ్రామపంచాయతీకి అత్యంత ముఖ్యమని అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్న ప్రతి ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, అవసరమైతే మరిన్ని కుటుంబాలను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా గ్రామపంచాయతీ వెంటనే స్పందిస్తుందని, ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. జీపీఓ రవి మాట్లాడుతూ వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం కొనసాగిస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవిలత మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తు చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనీల్ నరేష్, ఉపసర్పంచ్ నరేష్, జీపీఓ రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవిలత, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా సన్నాహక సమావేశం



**రామారెడ్డి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమ జోనల్ ఇంచార్జి రంజిత్ మోహన్ మాట్లాడుతూ జాతీయ భావం పెంపొందించే ఉద్దేశంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రతి ఇంటి పై జాతీయ జండా ఎగరవేసే విధంగా బీజేపీ కార్యకర్తలు యువత నీ, మహిళలను, విద్యార్థులను జాగృతం చేయాలని అంతకు ముందు మండల కేంద్రాల్లో, అసెంబ్లీ ల వారిగా, జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ లు నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య చరిత్ర, స్వాతంత్రం కోసం అమరులైన పోరాట యోధుల జీవిత చరిత్ర ఇప్పటి యువతకి తెలియజేయాల్సిన అవసరం ఉందని, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ పథకాన్ని ఆవిష్కరించాలని అన్నారు.

# కాంట్రాక్ట్ పనులకు ప్రభుత్వ ట్రాక్టర్ వినియోగం..?

**ప్రజాధనం దుర్వినియోగంపై విమర్శలు..**





**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్ట్ 4..** బోధన్ మండలంలోని సిదాపూర్ గ్రామపంచాయతీకి చెందిన ప్రభుత్వ ట్రాక్టర్‌ను ప్రైవేట్ కాంట్రాక్ట్ పనులకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా, గ్రామాభివృద్ధి పనులు వంటి ప్రజా అవసరాల కోసం ఉపయోగించాల్సిన ప్రభుత్వ ట్రాక్టర్‌తో గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భావన నిర్మాణానికి కాంట్రాక్టర్ ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి ప్రమేయం లేకుండా సిబ్బంది ని ఉపయోగించి పనుల కోసం ఇసుకను తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు వెలుగులోకి రావడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన వాహనాలను ప్రజా ప్రయోజనాలకే వినియోగించాల్సి ఉండగా, వాటిని వ్యక్తిగత లేదా కాంట్రాక్ట్ పనులకు ఉపయోగించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇటువంటి చర్యల వల్ల ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం జరుగుతోందని, దీనివల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, ప్రభుత్వ ట్రాక్టర్‌ను ఏ పనుల కోసం వినియోగించారు, ఎవరి ఆదేశాల మేరకు వినియోగించారు అనే విషయాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ప్రభుత్వ ఆస్తులు ప్రజా అవసరాలకే పరిమితమయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# బోధన్ ఒకటో వార్డు కౌన్సిలర్ శ్రీ.లక్ష్మీ రామ్మూర్తి గారి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ..



**బోధన్ ఆగస్టు 4..** బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి గారి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళకు చీరల పంపిణీ ఈ కార్యక్రమానికి మహిళలు డ్వాక్రా సిబ్బంది సుజాత తులసి కళ్యాణి. ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో వార్డు మహిళలు మరియు మాజీ సర్పంచ్ బంటు సాయిలు మా జి ఎంపీటీసీ సురేందర్ గౌడ్ తదితరులు ఈ చీరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సరస్వతినగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన...






**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు04 :** బోధన్ పట్టణంలోని సరస్వతినగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, స్థానిక నాయకులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం ఆయన కాంట్రాక్టర్లు, అధికారులతో మాట్లాడి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పకుండా పాటించాలని సూచించారు. సరస్వతినగర్ కాలనీ వాసులకు మురుగునీటి సమస్య తీవ్రంగా మారకుండా ఉండేందుకు డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నామని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయో లేదో స్థానిక నాయకులు, కాలనీవాసులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని మురుగునీరు నిలవకుండా డ్రైనేజీ నిర్మాణాలు సక్రమంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్ ఆదినారాయణ, కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు రెండు ఇళ్లు కూలిపోవడంతో బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 4** ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కురిసిన అకాల వర్షాలకు రెండు కుటుంబాల ఇళ్లు కూలిపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి చెందిన దూలం కిషన్--లక్ష్మి దంపతులు ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న పాత ఇల్లు భారీ వర్షాల కారణంగా కూలిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు నివాసం లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పెంబడి సాయిబాబాకు చెందిన మరో ఇల్లు కూడా వర్షాలకు కూలిపోవడంతో ఆ కుటుంబం సైతం తలదాచుకునే చోటు లేక ఇబ్బందులు పడుతోంది. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ దర్శనం మోహన్ సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడంతో పాటు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు బాధిత కుటుంబాలను ఓదార్చి, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి తగిన సహాయ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరారు.

# రోడ్డుపై నాగలి పరికరాలతో ట్రాక్టర్లు నడపవద్దు -- ఎస్సై బి. సుమలత




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )4. ఆగస్టు** ఇందల్వాయి మండల కేంద్రంలోని దొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బి. సుమలత మాట్లాడుతూ, వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే ట్రాక్టర్లకు నాగలి, కల్టివేటర్ వంటి వ్యవసాయ పరికరాలను అమర్చుకుని రహదారులపై ప్రయాణించరాదని సూచించారు. ఇలాంటి పరికరాలతో రోడ్లపై ట్రాక్టర్లు నడపడం వల్ల ఇతర వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి నాగలి లేదా ఇతర వ్యవసాయ పరికరాలతో ట్రాక్టర్లను రహదారులపై నడిపినట్లయితే సంబంధిత ట్రాక్టర్‌ను సీజ్ చేయడంతో పాటు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై బి. సుమలత హెచ్చరించారు. గ్రామ ప్రజలు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, రైతులు, వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి మండలంలో ఎస్సై బి. సుమలత అవగాహన కార్యక్రమం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి). 4 ఆగస్టు** ఇందల్వాయి మండల కేంద్రంలోని దొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి. సుమలత ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. రోడ్డుపైకి చిన్నారులను ఒంటరిగా పంపకూడదని, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి సూచనలు పాటించాలని ఆమె సూచించారు. అలాగే గ్రామంలో ఎవరైనా చిన్నారులను తీసుకెళ్లే ప్రయత్నం చేసినా లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పోలీసు శాఖ సూచనలను ఆసక్తిగా విన్నారు. గ్రామంలో ప్రజల భద్రత, చిన్నారుల రక్షణపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# ఉగ్రవాయి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు





**తల్లి పాలు శిశువుల ఆరోగ్యానికి శ్రీరామరక్ష**

**-- ప్రతి తల్లి తప్పనిసరిగా తల్లి పాలు అందించాలి**

**పోషకాహారం, శిశు సంరక్షణపై మహిళలకు అవగాహన కల్పించిన అధికారులు**

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్ట్ 4 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శిశువులకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించడం, తల్లుల్లో అవగాహన పెంచడం, ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరాలను నిర్మించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శిశువుకు తల్లి పాలు ఎంతో అవసరమని, బిడ్డకు తల్లి పాలు అందించడం ద్వారా మంచి ఆరోగ్యం, రోగనిరోధక శక్తి లభిస్తాయని తెలిపారు. తల్లి పాలు ప్రకృతి ప్రసాదించిన అమృతం లాంటివని, బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన అన్ని పోషకాలు తల్లి పాలలో సమృద్ధిగా ఉంటాయని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు తల్లి పాల ప్రాముఖ్యతను పూర్తిగా తెలుసుకోవాలని, ఎలాంటి అపోహలకు గురికాకుండా వైద్యులు, అంగన్వాడీ సిబ్బంది సూచనలు పాటించాలని సర్పంచ్ సూచించారు. ఆరోగ్యవంతమైన శిశువుల పెంపకంలో తల్లుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ ప్రపంచ తల్లి పాల వారోత్సవాల ఉద్దేశ్యాన్ని వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే మొదటి పాలను తప్పనిసరిగా ఇవ్వాలని, ఆ పాలు శిశువుకు రోగనిరోధక శక్తిని పెంచే సహజమైన రక్షణగా పనిచేస్తాయని తెలిపారు. పుట్టిన ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లి పాలు మాత్రమే అందించాలని, అనంతరం అదనపు పోషకాహారంతో పాటు తల్లి పాల కొనసాగింపు అవసరమని వివరించారు. తల్లి పాల వల్ల పిల్లల్లో ఎదుగుదల మెరుగుపడటంతో పాటు వివిధ అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. బాలింతలు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది గ్రామ మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహారం, ప్రసవం అనంతరం పాటించాల్సిన జాగ్రత్తలు, చిన్నారుల పెరుగుదల పర్యవేక్షణ, పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత వంటి విషయాలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలు వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా చిన్నారులతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ మహిళలు కార్యక్రమంలో పాల్గొని తల్లి పాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో తల్లి, శిశు ఆరోగ్యానికి సంబంధించి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు, చిన్నారులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు -- బిడ్డకు తొలి ఆరోగ్య రక్షణ, ఆరోగ్యవంతమైన సమాజానికి తొలి అడుగు అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# శబ్దిపూర్‌లో వర్షానంతర పారిశుద్ధ్య చర్యలపై జిల్లా అధికారుల ప్రత్యేక దృష్టి





**డీఎల్‌పీఓ , ఎంపీఓ త్రివేద్ క్షేత్రస్థాయి పర్యటన --**

**గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపు**

**సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు**

**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని శబ్దిపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు, తాగునీటి వనరులు, డ్రైనేజీ వ్యవస్థ, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, దోమల వ్యాప్తి అవకాశాలను సమీక్షిస్తూ జిల్లా స్థానిక సంస్థల అధికారి (డీఎల్‌పీఓ) ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పోస్ట్ రైన్ యాక్టివిటీస్ కార్యక్రమం నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) త్రివేద్ తో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, కాలువలు, చెత్త నిల్వ ప్రాంతాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, తాగునీటి నిల్వ కేంద్రాలను పరిశీలించిన అధికారులు వర్షాల కారణంగా ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిల్వ నీటిని వెంటనే తొలగించడం, డ్రైనేజీలను శుభ్రపరచడం, చెత్తను ప్రతిరోజూ సేకరించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ నిర్వహించడం, తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయడం వంటి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ వర్షాకాలంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు, అతిసారం వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ లేకుండా చూడడం, ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య భద్రతే తమకు ముఖ్యమని అన్నారు. వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి గ్రామంలో పారిశుద్ధ్య పనులను నిరంతరం చేపడుతున్నామని, ప్రతి వార్డులో ప్రత్యేకంగా శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారుల సూచనల మేరకు గ్రామంలో అవసరమైన అన్ని చర్యలను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు.

గ్రామపంచాయతీ కార్యదర్శి లింగం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గ్రామంలో పోస్ట్ రైన్ యాక్టివిటీస్‌ను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నామని, ప్రజలు కూడా పరిశుభ్రత పాటించి గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలతో సమావేశమై వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నిల్వ నీటిలో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తాగునీటిని మరిగించి తాగాలని, చిన్నారులు, గర్భిణీలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా ఆరోగ్య సమస్య కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ ఎంపీఓ, త్రివేద్ గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి లింగం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పోలీసు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**రామారెడ్డి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చర్మల్ తండా గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తల్లిపాల ఔన్నత్యం గొప్పదనం మరియు ముర్రుపాలు వాటి విలువను గురించి పోషక విలువలను గురించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా ఆడపిల్లల జనన అభివృద్ధి కోసం ఇన్ఫాంట్ బేబీ కిట్టును గ్రామంలో ఆడపిల్లలను ప్రసవించిన వారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం జిల్లాలో ఈ గ్రామంలోని గ్రామీణ స్థాయిలో ప్రారంభించడం ప్రధమమని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆడపిల్లల పుట్టుక వారి గౌరవం వారి అభివృద్ధి కోసం గ్రామీణులందరం కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మరియు సూపర్వైజర్ వినోదిని గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలు**

**లింగంపల్లి కుర్దు వంతెన పనులను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్**



**కామారెడ్డి ప్రతినిధి , ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న తాత్కాలిక వంతెన పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి రాకపోకల ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంతో దెబ్బతిన్న తాత్కాలిక వంతెనను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెన మరమ్మతు పనుల వివరాలను సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా వంతెన పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని, భవిష్యత్తులో వరదలు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన నిర్మాణ ప్రమాణాలను పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు. వంతెన మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు గ్రామస్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీస్ మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడైనా వర్షాలు, వరదల వల్ల సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేశ్ చంద్ర, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ), ఇంజనీరింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాత్కాలిక పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలి

## -- కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్







**రామారెడ్డి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాత్కాలిక వంతెన పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న తాత్కాలిక వంతెన పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వంతెన పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బలమైన నిర్మాణ ప్రమాణాలను పాటించాలని సూచించారు.వంతెన మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, అవసరమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, పోలీసు మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్, రాజేశ్ చంద్ర, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
-- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**రామారెడ్డి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వర్షాల పరిస్థితి, చెరువులు, వాగులు, రహదారులు, వంతెనలు, పాత భవనాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, వాగులు, కాలువలు, నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించారు. ముఖ్యంగా యువత, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడం, ఈత కొట్టడం లేదా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షించాలని కోరారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న లింగంపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలోని కేకేవై రహదారిపై కిలోమీటర్ 121/2-4 వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో ఆ మార్గంలో రాకపోకలు పునరుద్ధరించబడినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని చెరువుల కట్టలు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, పాత భవనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తిన వెంటనే రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లుతున్నందున, చెరువు పరివాహక ప్రాంతాలతో పాటు జీఆర్ కాలనీ ప్రజలు మరియు సమీప వార్డుల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అవసరం లేకుండా చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లాలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను కూడా సమీక్షించారు. ఇప్పటివరకు మొత్తం 171 గృహాలు దెబ్బతినగా, వాటిలో 167 గృహాలు పాక్షికంగా, 4 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా 4 చెరువులు దెబ్బతినగా, 32 రహదారులు వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు అధికారులు నివేదించారు. నష్టపరిహార అంచనా, పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

-- కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్






**రామారెడ్డి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో 1,300 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు నిర్దేశించిన 1,300 ఎకరాల లక్ష్యాన్ని సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆయిల్ పామ్ సాగుపై సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించి పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి మండలంలో లక్ష్యాల వారీగా ప్రణాళిక రూపొందించి, అర్హులైన రైతులను గుర్తించి సాగుకు ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని, లక్ష్య సాధనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, సహకార అధికారి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ కార్యదర్శులు, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కోటాల్‌పల్లిలో వర్షాల ప్రభావం, భూ సమస్యలపై ఎంఆర్ఓ క్షేత్రస్థాయి పరిశీలన





**గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న రెవెన్యూ అధికారులు --**

**త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ**

**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని కోటాల్‌పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులతో పాటు గ్రామంలో చాలా కాలంగా కొనసాగుతున్న భూ (ల్యాండ్) సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఎంఆర్ఓ మేడం మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాలను కాలినడకన పరిశీలించిన ఆమె, వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలు, వ్యవసాయ భూములు, నీటి నిల్వలు, భూ హద్దుల వివాదాలు, ప్రభుత్వ భూములకు సంబంధించిన అంశాలను పరిశీలించి స్థానిక ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఆర్ఓ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాల కారణంగా పంట పొలాలు దెబ్బతినడం, నీరు నిల్వ ఉండడం, కొన్ని ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడడం, భూముల హద్దులకు సంబంధించిన వివాదాలు, రికార్డుల సమస్యలు, సర్వే నిర్వహించాలని కోరుతూ వినతులు సమర్పించారు. ప్రతి సమస్యను ఓపికగా విన్న ఎంఆర్ఓ సంబంధిత అధికారులకు తక్షణమే పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

భూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరిస్తామని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎంఆర్ఓ స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక సర్వే నిర్వహించి భూ హద్దులను నిర్ధారించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను దశలవారీగా పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. వర్షాల ప్రభావంతో నష్టపోయిన ప్రాంతాలపై కూడా సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ కోటాల్‌పల్లిలో వర్షాల ప్రభావంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామంలో భూ సమస్యలు కూడా చాలా కాలంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల తరఫున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఎంఆర్ఓ స్వయంగా గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించడం అభినందనీయమని అన్నారు. అధికారుల సహకారంతో గ్రామంలోని పెండింగ్ సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపసర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి రెవెన్యూ, పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.

గ్రామ ప్రజలు కూడా తమ సమస్యలను ఎంఆర్ఓకు వివరించి, భూ రికార్డుల సవరణ, సర్వే, ప్రభుత్వ భూముల రక్షణ, వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రహదారుల మరమ్మతులు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులను అధికారులు సమగ్రంగా పరిశీలించి అవసరమైన చోట్ల వెంటనే చర్యలు ప్రారంభించాలని సంబంధిత శాఖలకు సూచనలు చేశారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఎంఆర్ఓ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్‌కుమార్, ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు గంగయ్య, లత, గీత, బాలయ్య, రమేష్, పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి, గ్రామ పాలన అధికారి అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్న

# ఇస్రోజీవాడిలో అడిషనల్ కలెక్టర్ ఎమ్మార్వో హేమబిందు ఆకస్మిక పర్యటన





**ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు పరిశీలన**

**వర్షాలతో కూలిన ఇళ్లను సందర్శించి బాధిత కుటుంబాలకు భరోసా**

**నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**



**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామాన్ని అడిషనల్ కలెక్టర్, ఎమ్మార్వో హేమబిందు మంగళవారం సందర్శించి భారీ వర్షాల కారణంగా గ్రామంలో ఏర్పడిన పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో పాటు పలు ఇళ్లకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో జిల్లా యంత్రాంగం తరఫున అడిషనల్ కలెక్టర్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

గ్రామానికి చేరుకున్న అడిషనల్ కలెక్టర్ ఎమ్మార్వో హేమబిందుకు గ్రామ జీపీఓ రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, సర్పంచ్ చిందం మల్లేష్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, వార్డు సభ్యులు మల్లి మనివ్వ, షేక్ అజిత్, మోహన్ రావు, కె. లక్ష్మి, కె. బాలమణి, కె. సాయవ్వ, మాధనీ నవీన్, ప్రణీత్ తదితరులు స్వాగతం పలికారు. గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను సర్పంచ్, ప్రజాప్రతినిధులు అధికారులకు వివరించారు. భారీ వర్షాల వల్ల గ్రామంలోని రహదారులు, ఇళ్ల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు.

అనంతరం ఇస్రోజీవాడి గ్రామం నుంచి గర్గుల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న వాగును అధికారులు పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటాన్ని పరిశీలించిన హేమబిందు, ప్రజల ప్రాణ భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాగు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అవసరమైతే పోలీసు సిబ్బందిని మోహరించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, వాహనదారులు, అత్యవసరం కాని పరిస్థితుల్లో వాగులను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

భారీ వర్షాల సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉందని పేర్కొంటూ, గ్రామ ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. వాగు నీటి మట్టం తగ్గే వరకు ఎవరూ సాహసాలకు పాల్పడవద్దని, ప్రమాదం అనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

తదుపరి గ్రామంలో భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇళ్లను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలతో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున అందించాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధితులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు.

ఇళ్ల నష్టంపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటిని పరిశీలించి జరిగిన నష్టాన్ని నమోదు చేయాలని, అర్హులైన బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం, ఇతర అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి జాప్యం లేకుండా సహాయక చర్యలు కొనసాగించాలని స్పష్టం చేశారు.

గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితిని కూడా పరిశీలించిన ఆమె, వర్షాల అనంతరం అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వైద్య, పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. నిల్వ నీరు తొలగించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన నిర్వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన అడిషనల్ కలెక్టర్ ఎమ్మార్వో హేమబిందు, వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలను వాగులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లనివ్వవద్దని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే రెవెన్యూ, పోలీసు, గ్రామపంచాయతీ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసిందని పేర్కొన్నారు.

గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, గ్రామంలో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పిన అడిషనల్ కలెక్టర్ ఎమ్మార్వో హేమబిందుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం సహాయ సహకారాలతో బాధిత కుటుంబాలకు త్వరగా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పర్యటనలో గ్రామ జీపీఓ రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, సర్పంచ్ చిందం మల్లేష్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, వార్డు సభ్యులు మల్లి మనవ్వ, షేక్ అజిత్, మోహన్ రావు, కె. లక్ష్మి, కె. బాలమణి, కె. సాయవ్వ, మాధనీ నవీన్, ప్రణీత్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

**ఆస్తి వివాదమే హత్యకు కారణం.**

**పక్కా ఆధారాలతో నేరం రుజువు**

**ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా విధించిన జిల్లా న్యాయస్థానం**

**బీర్కూర్ పోలీసుల దర్యాప్తును అభినందించిన ఎస్పీ రాజేష్ చంద్ర**



**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** ఆస్తి, భూమి వివాదాల నేపథ్యంలో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించింది. సాక్షుల వాంగ్మూలాలు, శాస్త్రీయ ఆధారాలు, పక్కా సాక్ష్యాధారాలతో నేరాన్ని రుజువు చేసిన బీర్కూర్ పోలీసులు కోర్టులో సమర్థవంతంగా కేసును నడిపించడంతో నిందితులకు శిక్ష పడింది.

వివరాల్లోకి వెళితే.. బీర్కూర్ మండలం బారంగెడ్గి గ్రామానికి చెందిన వడ్ల రాజ్‌కుమార్ తన తండ్రి వడ్ల మారుతి హత్యకు గురైనట్లు 02-09-2018న బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల మధ్య చాలా కాలంగా కొనసాగుతున్న ఆస్తి, భూమి వివాదాల నేపథ్యంలో పాత కక్షలతోనే ఈ హత్య జరిగినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు.

మృతుడు వడ్ల మారుతి, నిందితుడు వడ్ల సాయిలు అన్నదమ్ములు. పెద్దల సమక్షంలో ఆస్తి పంపకాల సమయంలో వ్యవసాయ భూమి విషయంలో ఇరువురి మధ్య వివాదం ఏర్పడింది. మృతుడి పేరున మూడు ఎకరాల భూమి, నిందితుడి పేరున రెండు ఎకరాల భూమి పట్టా కాగా, తనకు రావాల్సిన అర ఎకరం భూమి ఇవ్వలేదనే విషయంలో ఇరువురి మధ్య మనస్పర్థలు కొనసాగాయి.

ఈ క్రమంలో సుమారు పది సంవత్సరాల క్రితం ఇరువురి మధ్య గొడవ జరగడంతో నిందితుడు వడ్ల సాయిలు తన అన్నపై కేసు పెట్టాడు. అనంతరం పెద్దల సమక్షంలో రాజీ కుదరడంతో కేసు ఉపసంహరించుకున్నారు. అయితే భూమి విషయంలో సమస్య పరిష్కారం కాకపోవడంతో పాత కక్షలు కొనసాగినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

ఈ నేపథ్యంలో 2018 సెప్టెంబర్ 2న వడ్ల సాయిలు తన అన్న వడ్ల మారుతిని మృదంగం మరమ్మతుల పేరుతో ఇంటికి పిలిపించాడు. అక్కడ తన కుమారుడు వడ్ల గజానంద్‌తో కలిసి వడ్రంగి బాడిషతో తలపై దాడి చేయడంతో మారుతి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌లో బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

ఈ ఘటనపై బీర్కూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో సాక్షుల వాంగ్మూలాలు, శాస్త్రీయ ఆధారాలు, ఇతర కీలక సాక్ష్యాలను సేకరించి నిందితులు ఎ1) వడ్ల గజానంద్ (27), ఎ2) వడ్ల సాయిలు (50) లపై కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు.

కేసు విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలాలు, పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిద నిందితులపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు. దీంతో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఈ కేసులో ప్రభుత్వ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూర్య ప్రసాద్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. కేసును శాస్త్రీయంగా దర్యాప్తు చేసిన అప్పటి బీర్కూర్ సీఐ శ్రీనివాస్ రావు (ప్రస్తుతం ఎల్లారెడ్డి డీఎస్పీ), అప్పటి ఎస్ఐ ఎం. సంపత్, ప్రస్తుత బీర్కూర్ సీఐ తిరుపయ్య, ఎస్ఐ రాములు, కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, సీడీవో మోహన్ సింగ్‌లను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు.

నేరస్తులకు శిక్ష పడేలా పక్కా దర్యాప్తు చేపట్టి కోర్టులో ఆధారాలతో నిరూపించిన పోలీసు అధికారుల కృషిని ఎస్పీ ప్రశంసించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే నేరాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి





**ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల తొలి కర్తవ్యం**

**వాగులు, చెరువులు, కల్వర్టుల వద్దకు వెళ్లొద్దు**

**వరదలో చిక్కుకున్న పెళ్లి బస్సులోని 45 మందిని కాపాడిన పోలీసులు,**

**అగ్నిమాపక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర**

**విధి నిర్వహణలో అంకితభావం చూపిన సిబ్బందికి ఎస్పీ అభినందనలు**

**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అధికారులకు సూచించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మంగళవారం జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర కామారెడ్డి పట్టణంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు వద్దకు వెళ్లి నీటి ప్రవాహం, నీటి మట్టం పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి వరద పరిస్థితులు, తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో చెరువులు, వాగులు, కాలువలు, కల్వర్టులు, లోతట్టు ప్రాంతాలు, వరద ప్రవాహ ప్రాంతాల వద్దకు ఎవరూ వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం చాలామంది ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లి సెల్ఫీలు,



వీడియోలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి చర్యలు ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చిన్నారులు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని, ప్రయాణాలు చేసే వారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

వరద ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు

ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువులు, వాగులు, వరద ప్రభావిత ప్రాంతాలు, రద్దీ కూడళ్ల వద్ద అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు.

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వరదలు, వర్షాల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

వరదలో చిక్కుకున్న పెళ్లి బస్సుకు రక్షణ

కాగా, సోమవారం రాత్రి కామారెడ్డి పట్టణంలో కురిసిన భారీ వర్షానికి సుభాష్ రోడ్ చౌరస్తా వద్ద వరద నీరు చేరడంతో ఒక పెళ్లి బస్సు చిక్కుకుంది. బస్సులో ఉన్న 45 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా సమన్వయంతో వ్యవహరించి బస్సులోని 45 మంది ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.

అనంతరం ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ బస్సును ఏర్పాటు చేసి వారు తమ ప్రయాణాన్ని కొనసాగించేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

సిబ్బంది సేవలను ప్రశంసించిన ఎస్పీ

భారీ వర్షంలోనూ ప్రజల రక్షణ కోసం సమయస్ఫూర్తితో స్పందించి 45 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సేవలను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు.

విపత్కర పరిస్థితుల్లో విధి నిర్వహణలో అంకితభావం, ధైర్యం ప్రదర్శించిన సిబ్బంది పనితీరు అభినందనీయమని అన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని లేదా డయల్-100 అత్యవసర సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, కామారెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి





**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 4:** కామారెడ్డి జిల్లా బీర్కూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ)ను జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని పరిశీలించారు. బోధన విధానం, విద్యార్థుల ప్రతిభ, పాఠశాలలో అందుతున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం వసతి గృహం, వంటశాల, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి విద్యార్థినులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి నాణ్యమైన విద్య అందించడంతో పాటు విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకన్న, ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మేక మృతి.. మరో మేకకు తీవ్ర గాయాలు

**ట్రాన్స్‌ఫార్మర్ వద్ద భద్రతా చర్యలు కరువు.. తెగిపడిన విద్యుత్ వైర్లతో ప్రమాదం**

**మేకలను మేపేందుకు వెళ్లిన కాపరికి తప్పిన ప్రాణాపాయం**

**విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.. నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ శివారులో విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి ఓ మూగజీవి బలైన ఘటన చోటుచేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు లేకపోవడం, విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండటంతో తెగిపడిన వైర్లు మేకలపై పడగా ఒక మేక అక్కడికక్కడే మృతి చెందింది. మరో మేకకు విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలు కాగా, ప్రస్తుతం పశువైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది. ఆరేపల్లి గ్రామానికి చెందిన బైకారి మల్లయ్యకు చెందిన మేకలను ప్రతిరోజు మాదిరిగానే గ్రామ శివారులో మేతకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు మేకలు వెళ్లగా, పైన ఉన్న విద్యుత్ వైరు అకస్మాత్తుగా తెగిపడి మేకలపై పడింది. దీంతో విద్యుత్ ప్రవాహం తగిలి ఒక మేక అక్కడికక్కడే మృత్యువాత పడింది. మృతి చెందిన మేక విలువ సుమారు రూ.15 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. మరో మేకకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే వెటర్నరీ వైద్యులను సంప్రదించి చికిత్స అందిస్తున్నారు.

**రైతుకు తప్పిన పెను ప్రమాదం**

ఈ ఘటనలో మేకలతో పాటు ఉన్న బైకారి మల్లయ్యకు కూడా ప్రమాదం తప్పింది. విద్యుత్ వైర్లు తెగిపడిన విషయాన్ని గమనించి పక్కకు తప్పుకోవడంతో తనకు ప్రాణాపాయం తప్పిందని ఆయన తెలిపారు. బాధితుడు బైకారి మల్లయ్య మాట్లాడుతూ.. "మేకలను మేతకు తీసుకెళ్లిన సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఎలాంటి రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదం జరిగింది. విద్యుత్ వైరు తెగిపడి నా మేకపై పడటంతో ఒక మేక చనిపోయింది. మరో మేకకు గాయాలు అయ్యాయి. నా ప్రాణానికి కూడా ప్రమాదం తప్పింది. ఈ నష్టానికి విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత వహించాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతపై ప్రశ్నలు**

గ్రామాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ కంచెలు ఏర్పాటు చేయడం, విద్యుత్ తీగలను ఎప్పటికప్పుడు పరిశీలించడం విద్యుత్ శాఖ బాధ్యత అని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అయితే కొన్ని చోట్ల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామ శివారుల్లో ఉన్న విద్యుత్ పరికరాల వద్ద జాగ్రత్తలు తీసుకోకపోతే మనుషులతో పాటు మూగజీవులు కూడా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి**

విద్యుత్ ప్రమాదం వల్ల నష్టపోయిన తనకు నష్టపరిహారం అందించాలని బాధితుడు మల్లయ్య ప్రభుత్వాన్ని, విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అలాగే ఆరేపల్లి గ్రామ శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వెంటనే రక్షణ కంచె ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మండల వార్డ్ మెంబర్స్ ఫోరం ఇంచార్జి ఎన్నిక



**రామారెడ్డి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన లక్కాకుల శేఖర్ (జెసిబి) రామారెడ్డి గ్రామ 14 వ వార్డు మెంబర్ సభ్యుడు మండల కేంద్రంలోని వార్డు మెంబర్ ల ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండల ఫోరం ఇన్చార్జిగా ఎన్నికవ్వడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంగు రవీందర్ గౌడ్, రావు ఫ్, గుర్జ కుంట స్వామి,పశుపతి, చిన్న అంజయ్య, కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చెయ్యాలి

**--6న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ సంకల్ప సభ**

**--భారీ ఎత్తున్న హాజరు కావాలి**

**--టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సాయ గౌడ్**



**సదాశివనగర్, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి)** సామాజిక న్యాయ తెలంగాణ సాధ నే లక్ష్యంగా ఆవిర్భవించిన తెలంగాణ రక్షణ సేనపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6న సరూర్ నగర్ లోని ఇండోర్ స్టేడియం లో టి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చెయ్యాలని టి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాలాలి సాయగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్. జయంతిని పురస్కరించుకొని సరూర్ ఇండోర్ స్టేడియంలో సభ నిర్వహిస్తున్నామన్నారు. ఎలారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్. ఆదేశాల మేరకు తెలంగాణ రక్షణ సేన నాయకులు భారీ ఎత్తున తరలిరావాలన్నారు. తెలంగాణలో ప్రతి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కాల్సిన అవసరముందని, ఈ విషయమై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ నెల 6న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ నిర్వహించనున్నామన్నారు. సామాజిక తెలంగాణ కావాలని కోరుకున్న ప్రొఫెసర్ జయశంకర్. జయంతి రోజునే ఈ సభను నిర్వహిస్తున్నామని, జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీల్లో అనేక కులాల వారికి కనీసం గ్రామ సర్పంచ్ గా కూడా అవకాశం దక్కడం లేదన్నారు. అన్ని వర్గాలకు రాజ్యాధికారం లో ప్రాతినిధ్యం దక్కేలా ఈ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ అధ్యక్షుడు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, కుప్రియల్ గ్రామ అధ్యక్షుడు చాకలి లింగం,శివ,జంగంగారి సాయిలు, లక్ష్మన్, కాట్మాడే శ్రావణ్, రాజు తదుతరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో అతలాకుతలమైన గూడెం గ్రామం




**దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన డీఎల్‌పీఓ, ఎంపీడీఓ, ఎంపీఓ**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**

**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షం గ్రామాన్ని అతలాకుతలం చేసింది. జిల్లాలోనే అత్యధికంగా వర్షపాతం నమోదైన ప్రాంతాల్లో గూడెం గ్రామం ఒకటిగా నిలిచిందని స్థానికులు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో గ్రామంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంట పొలాల్లో భారీగా నీరు నిల్వ ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

భారీ వర్షాల కారణంగా వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూముల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. పలు గ్రామీణ రహదారులు బురదమయంగా మారడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాగులు, కాలువలు ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

వర్ష పరిస్థితులను పరిశీలించేందుకు మంగళవారం గూడెం గ్రామాన్ని కామారెడ్డి డీఎల్‌పీఓ, కామారెడ్డి ఎంపీడీఓ హెప్సీబా రాణి, ఎంపీఓ త్రివేద్, గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు సందర్శించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి, వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను, వాగు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

వాగుల వద్ద ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని గుర్తించిన అధికారులు, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలువలను దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. చిన్నారులను నీటి ప్రవాహాలకు దూరంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే గ్రామపంచాయతీ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

ఈ పరిశీలనలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొని అధికారులకు గ్రామంలోని సమస్యలను వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి రైతులకు, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# అంధకారంలో గుమస్తా కాలనీ.. రాత్రంతా విద్యుత్ లేక

**నరకయాతన అనుభవించిన ప్రజలు**

**సోమవారం రాత్రి 11 గంటల నుంచి మంగళవారం ఉదయం**

**8 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచివేత**

**చిన్న వర్షానికే కరెంటు నిలిచిపోతోందని ఆవేదన..**

**శాశ్వత పరిష్కారం కోరుతున్న కాలనీవాసులు**

**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని గుమస్తా కాలనీ ప్రజలు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం రాత్రి 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకు దాదాపు తొమ్మిది గంటలపాటు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో కాలనీ మొత్తం అంధకారంలో మునిగిపోయింది. రాత్రంతా విద్యుత్ లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉక్కపోత, దోమల బెడదతో ప్రజలు నిద్రపోలేక రాత్రంతా మేల్కొని గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాలనీలో చిన్నపాటి వర్షం కురిసినా వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోవడం నిత్యకృత్యంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్వల్ప గాలులు వీచినా, చిరు జల్లులు పడినా గంటల తరబడి కరెంటు నిలిచిపోతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్య కొత్తది కాదని, చాలా కాలంగా కొనసాగుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు.

పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన ఆశించిన స్థాయిలో ఉండడం లేదని కాలనీవాసులు తెలిపారు. ఫిర్యాదు చేసిన తర్వాత కూడా విద్యుత్ పునరుద్ధరణలో తీవ్ర జాప్యం జరుగుతోందని, అత్యవసర పరిస్థితుల్లో కూడా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేసి వెళ్లిపోవడం తప్ప సమస్య మూల కారణాన్ని గుర్తించి పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని పేర్కొన్నారు.

తరచూ విద్యుత్ అంతరాయాల కారణంగా గృహోపకరణాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతోందని, ఫ్రిజ్‌లు, టీవీలు, ఇన్వర్టర్లు, ఇతర విద్యుత్ పరికరాలు కూడా దెబ్బతింటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఉద్యోగులు, వ్యాపారులు తమ పనులను సక్రమంగా నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వేసవి, వర్షాకాలాల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతోందని తెలిపారు.

గుమస్తా కాలనీలో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడానికి గల అసలు కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి గుమస్తా కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు.

# దివ్యాంగుల పాఠశాల సందర్శన

**-- ఎంఈఓ ఆనంద్ రావు**




**రామారెడ్డి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల భవిత దివ్యాంగుల పాఠశాల యందు ఫిజియోథెరపీ క్యాంపు మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ రావు ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి శారీరక వైకల్యం గల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి వచ్చి డాక్టర్ అక్షయ్ కుమార్ సేవలు పొందడం జరిగింది. డాక్టర్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా వ్యాయామ చికిత్స చేసినట్లయితే వారి వైకల్యాన్ని కొంత వరకు తగ్గించి సాధారణ విద్యార్థులతో కలిసి తమ కార్యక్రమాలు నిర్వహించుకోగలరని దీనికి తల్లిదండ్రుల సహాయ సహకారం ఎంతో అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్నాపూర్ హెచ్ఎం ఆనంద్,సి ఆర్ పి మెహమూద్, భవిత పాఠశాలఉపాధ్యాయులు రమేష్, పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రి అందజేసిన ఎస్సై పుష్ప రాజ్.



**సదాశివనగర్, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో బీసీ వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చెక్క కట్టెతో క్రికెట్ ఆడుతున్నారని గమనించి బీసీ హాస్టల్ విద్యార్థులకు సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్. క్రీడాకారులకు క్రికెట్ క్రీడా సామాగ్రి అందజేయడం జరిగింది. మంచి క్రమశిక్షణతో ఉంటూ క్రీడాల పట్ల నైపుణ్యం పెంచుకొని మునుముందు నిర్వహించే జిల్లా రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ప్రతినిధ్యం వహించే విధంగా తర్ఫీదు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటల్లో రాణించి ఉద్యోగ సమయంలో క్రీడా కోటను వినియోగించుకోవాలన్నారు. మంచి క్రమశిక్షణతో ఉండి విద్య నింపసిస్తున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# కామారెడ్డి పెద్ద చెరువుకు పూజా కార్యక్రమాలు



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పెద్ద చెరువు అలుగులు పారిన సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్,కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి, చెరువును సందర్శించి పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..! కామారెడ్డి పెద్ద చెరువు అలుగు పారుతున్న సందర్భం చాలా సంతోషమని అదే విధంగా ఈ యొక్క వర్షాకాలంలో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజల సుభిక్షంగా ఉండాలని,కోరడం జరిగింది.

# నిల్వ నీటిని తొలగించిన మున్సిపల్ చైర్ పర్సన్

**-- ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** డ్రైవర్స్ కాలనీ లోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాఠశాల ఆవరణలో నీరు మొత్తం నిలిచిపోయి విద్యార్థులకు కనీస రాకపోకలకు కూడా తీవ్ర అంతారాయం కలిగి పాఠశాలకు కూడా రాలేని పరుస్థితుల్లో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ వెంటనే స్పందించి మున్సిపల్ జేసిబి ని పిలిపించి సమస్యను తొలగించడం జరిగింది. దీంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కి ధన్యవాదములు చెబుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ కల్లెం సావిత్రి సత్యం,తాటి లావణ్య ప్రసాద్, వాజీద్,సిద్ధిఖ్,మున్సిపల్ డిఈ హన్మంతరావు, వార్డ్ ఆఫీసర్స్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బట్టల కుట్టు పనులకు దరఖాస్తు చేసుకోవాలి- కలెక్టర్ అశిష్ సంగ్వాన్

**7వ తేదీ వరకు గడువు**



**గాంధారి, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫార్మ్ బట్టలు కుట్టే పనుల కోసం ఆసక్తి గల టైలర్లు, టైలరింగ్ సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం విద్యార్థులకు కుట్టించాల్సిన యూనిఫార్మ్ క్లాత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ పనులు చేపట్టేందుకు ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు నిబంధనల మేరకు ఈ నెల 7వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 5వ తేదీ నుంచి గాంధారి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో కొనసాగుతుందని తెలిపారు. అర్హత కలిగిన టైలర్లు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అశిష్ సంగ్వాన్ కోరారు.

# బీర్కూర్ ఎస్ఐ రాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ధర్మతేజ, బీఆర్ఎస్ నాయకులు



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 4:** బీర్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐకు పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కనిగిరి విఠల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# 108 అంబులెన్స్ సేవలతో కనకల్ శిశువుకు పునర్జన్మ

-మొదటిపేజీ తరువాయి

ఉష్ణోగ్రతను సాధారణ స్థితిలో ఉంచుతూ వార్మ్ కండిషన్‌లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు. 108 సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి అత్యవసర సమయంలో అందించిన సేవలు శిశువు ప్రాణాలను కాపాడడంలో ఎంతో ఉపయోగపడ్డాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య సేవలపై ప్రశ్నలు ఈ ఘటనతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య నిపుణుల అందుబాటుపై మరోసారి చర్చ మొదలైంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాల్సి ఉండగా, చిన్న పిల్లలకు సంబంధించిన అత్యవసర కేసులను కూడా నిజామాబాద్ లేదా హైదరాబాద్ ఆసుపత్రులకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్ర ఆసుపత్రికి ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది పేద ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. అయితే నిపుణులైన వైద్యులు, అవసరమైన సౌకర్యాలు లేకపోవడంతో చాలామంది రోగులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రతి చిన్న సమస్యకు రిఫరల్ ఎందుకు..?

సాధారణ జ్వరం, జలుబు, దగ్గు వంటి ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులకు కూడా పూర్తి స్థాయి వైద్యం అందక రిఫర్ చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో అత్యవసర సమయంలో స్థానికంగా వైద్యం అందకపోతే తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నప్పటికీ, తీవ్రమైన కేసులే కాకుండా సాధారణ కేసులు కూడా నిజామాబాద్, హైదరాబాద్ వైపు వెళ్లాల్సి వస్తే జిల్లా ఆసుపత్రి అవసరం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పేద ప్రజలకు భారంగా మారుతున్న రిఫరల్ విధానం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందని నమ్మకంతో వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలు రిఫరల్ కారణంగా ప్రైవేట్ ఆసుపత్రులు లేదా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో ప్రయాణ ఖర్చులు, వైద్య ఖర్చులు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

వైద్య నిపుణులను నియమించాలని డిమాండ్

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య నిపుణులతో పాటు అన్ని ముఖ్య విభాగాల్లో వైద్యులను వెంటనే నియమించాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైన పరికరాలు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కేవలం రిఫరల్ కేంద్రంగా కాకుండా ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందించే ప్రధాన ఆసుపత్రిగా అభివృద్ధి చెందాలని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు



**రామారెడ్డి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీ గా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం సందర్భంగా సింధూర పూజలు ఘనంగా నిర్వహించారు. తదుపరి భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, నాగరాజు, భరత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## సినిమా ఫలితాలను ముందుగా అంచనా వేయలేం..
## 'కంగువ' డిజాస్టర్‌పై స్పందించిన సూర్య



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తన కెరీర్‌లో ఎదురైన బిగ్గెస్ట్ సెట్‌బ్యాక్స్ మరియు విజయాల గురించి తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గతంలో భారీ అంచనాల మధ్య విడుదలైన 'కంగువ' సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంపై ఆయన స్పందించారు. సినిమా రంగంలో ఫలితాలను ఎప్పుడూ ముందుగా అంచనా వేయలేమని తెలిపిన సూర్య. ఇండస్ట్రీలో 30 ఏళ్ల అనుభవం ఉన్నప్పటికీ, ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉన్నానని పేర్కొన్నారు. సినిమా ఫలితాల గురించి వివరిస్తూ.. ఒక చిత్రం కోసం దాదాపు 200 రోజులకు పైగా, అర్ధ సంవత్సరం పాటు ఎంతో కష్టపడి విశ్వాసంతో పని చేసినప్పటికీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పూర్తిగా నిరాశపరిచిందని తెలిపారు. అదే సమయంలో కేవలం 45 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న మరో సినిమా ఆ సంవత్సరపు బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందని అన్నారు. 'కంగువ' చిత్రం భారీ బజ్ మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద నిరాశపరచగా, ఆ తర్వాత ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వచ్చిన 'కరుప్పు' సినిమా సూర్య కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇదే ఇంటర్వ్యూలో లోకేష్ కనగరాజ్ సినిమా యూనివర్స్‌లోని మోస్ట్ అవేటెడ్ రోలెక్స్ పాత్ర గురించి కూడా సూర్య క్లారిటీ ఇచ్చారు. రోలెక్స్ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై తనకు కూడా స్పష్టత లేదని, లోకేష్ ప్రస్తుతం అల్లు అర్జున్ సినిమాతో పాటు 'విక్రమ్ 2' పనులతో బిజీగా ఉన్నారని తెలిపారు. అయితే లోకేష్ మాత్రం ఇంటర్వ్యూలలో రోలెక్స్ స్క్రిప్ట్ రాస్తున్నానని చెబుతున్నారని, సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు 'ఆవేశం' దర్శకుడు జీతు మాధవన్ దర్శకత్వంలో తన హోమ్ ప్రొడక్షన్‌లో తెరకెక్కిన సినిమా షూటింగ్ నిన్ననే పూర్తయిందని, ఈ సినిమా ఈ ఏడాది చివరి నాటికి ప్రేక్షకుల ముందుకు రానుందని సూర్య అధికారికంగా ప్రకటించారు.

## 'మిర్జాపూర్' మూవీ నుంచి క్రేజీ ర్యాప్ సాంగ్.. 'దో నంబరీ' పాట విన్నారా!

ఓటీటీలో భారీ క్రేజ్ సంపాదించుకున్న పాపులర్ ఫ్రాంచైజ్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 'మిర్జాపూర్ ది మూవీ' నుంచి మేకర్స్ ఒక క్రేజీ మాస్ ర్యాప్ సాంగ్‌ను విడుదల చేశారు. 'దో నంబరీ' పేరుతో వచ్చిన ఈ హై-వోల్టేజ్ సాంగ్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. ఈ పాటను ప్రముఖ ర్యాపర్ దండా నియోలీవాలా ఆలపించడమే కాకుండా స్వయంగా సాహిత్యాన్ని అందించి, స్వరపరిచారు. 'బందే నంబర్ 1 కే.. ధంధే దో నంబరీ' అంటూ సాగే లిరిక్స్, ఊరమాస్ బీట్స్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 4, 2026 న థియేటర్లలో భారీ ఎత్తున విడుదల కానుంది. మరోవైపు అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మిర్జాపూర్ ది మూవీ' ఆఫీషియల్ ట్రైలర్ ఈ నెల ఆగస్టు 11న విడుదల కానుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్, అమెజాన్ ఎంజిఎమ్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాను అభినయ్ పండిట్ సినిమాటోగ్రఫీతో, మెహ్రాన్ ఎడిటింగ్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కిస్తున్నారు.



## గచ్చిబౌలిలో చార్మినార్ సెటప్.. ప్రభాస్ ఫౌజీ షూటింగ్‌కు సాలిడ్ ప్లాన్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి--లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటీవల సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో పలు వార్తలు ప్రచారంలోకి వచ్చినప్పటికీ, వాటికి నిర్మాతలు ఇప్పటికే చెక్ పెట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.



## ఎప్పటికైనా ఆ తెలుగు స్టార్ హీరో సినిమాలో నటించాలన్నది నా కోరిక.. మనసులో మాట బయటపెట్టిన లయ

సీనియర్ హీరోయిన్ లయ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సావిత్రి, సౌందర్య తర్వాత తెలుగులో హోమ్లీ హీరోయిన్ గా లయ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా తెలుగులో ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది లయ. తనదైన అందం, సహజ నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుందీ అందాల తార. అయితే పెళ్లి తర్వాత క్రమంగా సినిమాలకు దూరమైంది లయ. భర్తతో కలిసి విదేశాల్లో సెటిలైపోయింది. అయితే ఇప్పుడు పిల్లలు పెరిగి పెద్ద వారవ్వడంతో మళ్లీ సినిమా ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చిందీ ముద్దుగుమ్మ. గతేడాది నితిన్ హీరోగా నటించిన తమ్ముడు సినిమాతో సెకెండ్ ఇన్నింగ్స్ షురూ చేసింది లయ. ఇక ఈ ఏడాది శివాజీతో కలిసి సాంప్రదాయనీ సుప్పిని శుద్ధపూసని అనే సినిమాలో లీడ్ రోల్ చేసింది. రీసెంట్ గా జగపతిబాబుతో కలిసి వదలా, అలాగే శ్రీకాంత్ తో కలిసి మిస్టర్ మిడిల్ క్లాస్ అనే సినిమాల్లో లీడ్ హీరోయిన్ గా చేసింది. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ లో లయకు కలిసి రావడం లేదు. ఇప్పటివరకు ఆమె చేసిన నాలుగు సినిమాలన్నీ కమర్షియల్ గా విజయం సాధించలేకపోయాయి. దీంతో రీఎంట్రీలో సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తోందీ అందాల తార.

ఇదిలా ఉంటే తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితోనూ కలిసి నటించింది లయ. బాలకృష్ణ వంటి సీనియర్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే ఆమెకు మాత్రం మెగాస్టార్ చిరంజీవి సినిమాలో చేయాలన్న కల కలగానే మిగిలిపోయిందట. ఇదే విషయంపై ఇక ఇంటర్వ్యూలో మాట్లాడిన లయ.. 'ఒక్కొక్కరు ఒక్కో స్టేజ్ నుంచి వస్తారు. హీరోయిన్‌గా రాణిస్తారు. స్టార్‌గా ఎదుగుతారు. సక్సెస్‌ని బట్టి వారి రేంజ్ పెరుగుతూ ఉంటుంది. నేను కూడా ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చాను. ఒక స్టేజ్‌కి వచ్చాక మరో స్టేజ్‌కి వెళ్లాలనుకుంటాం. నా సినిమా కెరీర్ లో చాలా మంది హీరోలతో నటించాను. కానీ మెగాస్టార్ చిరంజీవితో కలిసి వర్క్ చేసే అవకాశం రాలేదు. ఆయనతో సినిమా చేయాలన్న కోరిక ఎప్పటి నుంచో ఉంది. కానీ ఇప్పటివరకు ఆ కోరిక తీరలేదు. చిరంజీవితో సినిమా చేయలేకపోయాననే వెలితి అలానే ఉండిపోయింది. ఆ అసంతృప్తి ఇప్పటికీ ఫీలవుతుంటాను. కనీసం సెకెండ్ ఇన్నింగ్స్ లోనైనా ఆయనతో సినిమా చేసే అవకాశం వస్తే బాగుండు' అని చెప్పుకొచ్చారు లయ. ప్రస్తుతం ఈ సీనియర్ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. మరి మెగాస్టార్ తో నటించే ఛాన్స్ లయకు ఎప్పుడు వస్తుందో చూడాలి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967